**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : ఫిబ్రవరి 1, 2017.

**హెచ్1బి వీసాలపై అమెరికాపై కేంద్రం ఒత్తిడి తేవాలి.**

**- సిపిఐ(యం)**

అమెరికా హెచ్1బి వీసాల నిబంధనలను కఠినతరం చేస్తూ అమెరికా తయారు చేసిన ముసాయిదా బిల్లు భారతదేశ యువ ఉద్యోగులపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఈ బిల్లు వల్ల అమెరికాలో పనిచేస్తున్న 3.5 లక్షలపైగా భారతీయుల ఉద్యోగాలకు ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా అమెరికాలో హెచ్1బి వీసాలమీద రాష్ట్రానికి చెందిన లక్షకుపైగా ఉద్యోగులు ట్రంప్ నిర్ణయంతో వీధినబడతారు. హెచ్1బి వీసా నిబంధనలతో దేశంలో కూడా ఐటి ఉద్యోగాలు కుదించుకుపోతాయి. ఈ నేపథ్యంలో హెచ్1బి వీసాల నిబంధనలు మార్పు లేకుండా చేయడానికి అమెరికాతో ద్వైపాక్షిక చర్చలు జరిపేలా ప్రధాని మోడీ ఒత్తిడి తేవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వంలో భాగంగా ఉన్న తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి హెచ్1బి వీసాల నిబంధనలపై సంప్రదింపులు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్ చేస్తోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి